

పనులు సకాలంలో పూర్తి చేయాలి

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేందుకు హైదర్‌షాకోట్ ఎర్రకుంటలో పూడికతీత పనులను ప్రారంభించారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు పనులను చేపట్టారు. కాగా బండ్లగూడ జాగీర్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి పరిశీలించి పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. **– బండ్లగూడ**

అధికారులకు పలు సూచనలు చేస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

యూనిఫాంలు సిద్ధం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

జూబ్లీహిల్స్, జూన్ 1: జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి యూనిఫాంలు సిద్ధం చేయాలని ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ డీఈఓ సామ్యూల్ రాజ్ సూచించారు. శనివారం యూసుఫ్‌గూడ సర్కిల్ పొదుపు సంఘాల మహిళలతో అమ్మ ఆదర్శ పాఠశాల సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులతో పాటు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీఓ వెంకటకిషన్ రావు, ఖైరతాబాద్–2 డిప్యూటీ ఐఓఎస్ శ్రావణ్‌కుమార్, ఏఈ, ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధి, ఆర్పీ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

శంషాబాద్ పట్టణంలో ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీల్లో భాగంగా రిజిస్టర్ పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీఈ లీనా

శంషాబాద్ రూరల్, జూన్ 1: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని వ్యవసాయశాఖ ఏడీఈ లీనా సూచించారు. శనివారం శంషాబాద్ పట్టణంలో వ్యవసాయ, పోలీస్‌శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేశారు. వ్యవసాయశాఖ ఏడీఈ లీనా మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, విత్తనాలు, ఎరువుల సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. నిల్వల బోర్డులను ఏర్పాటు చేయాలని దుకాణదారులకు సూచించారు. రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. తనిఖీలు చేసిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఎస్ఐ రాంచంద్రయ్య ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గన్‌పార్క్ నుంచి అమరవీరుల స్తూపం వరకు జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో హిమాయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు డి.రాజేందర్‌కుమార్, కొల్కుల శ్రీకాంత్, యాదగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– హిమాయత్‌నగర్

దళిత బహుజనుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, జూన్ 1: దళిత బహుజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళిత బహుజనుల జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. సామాజిక న్యాయం, రక్షణ, ఆత్మగౌరవం దళిత బహుజన వర్గాలకు అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నేడు(ఆదివారం) ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రమాదాల నివారణకు మాన్‌సూన్ భద్రతా ప్రణాళికలు

మ్యాన్‌హోల్స్ లోపల ఏర్పాటు చేస్తున్న సేఫ్టీ గ్రిల్

- సమస్యాత్మక ప్రాంతాలలో సేఫ్టీగ్రిల్స్ ఏర్పాటు
- విపత్తులు ఎదుర్కొనేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు
- పనులను పర్యవేక్షిస్తున్న జలమండలి అధికారులు

జూబ్లీహిల్స్, జూన్ 1: వర్షాలతో సంభవించే ప్రమాదాల నివారణకు జలమండలి అధికారులు మాన్‌సూన్ సేఫ్టీ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఎల్లారెడ్డిగూడ సెక్షన్ పరిధిలోని యూసుఫ్‌గూడతో పాటు వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలో డీప్ మ్యాన్‌హోల్స్ ఉన్న చోట సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు పాదచారులకు, వాహనదారులకు ప్రమాదాలు జరుగకుండా హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ ఉన్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. పనులను జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

జూబ్లీహిల్స్, జూన్ 1: లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ఏఆర్వోలు సేవా ఇస్లావత్, దశరథ్‌సింగ్ రాథోడ్ పోలీసు అధికారులకు సూచించారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో జూన్ 4న పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడంచెల భద్రతా వలయంతో పాటు కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు.

హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విజయ గణపతి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని మేయర్ లతాప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో 108మంది దంపతులతో హోమాలు నిర్వహించారు. **– బండ్లగూడ**

శంషాబాద్ పట్టణంలోని హోటల్స్, పాస్ట్‌ఫుడ్ సెంటర్లు వారం పాటు నిల్వ చేసిన మాంసం, కల్తీ నూనె, వస్తువులు కలుపుతున్నారని కౌన్సిలర్ ఇప్పునూతల అజయ్ ఆరోపించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని శనివారం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

– శంషాబాద్ రూరల్



ELECTION SCHEDULE OF SRI VENKATESHWARA COOPERATIVE HOUSE BUILDING SOCIETY LTD.,
Regd.No. TAB-185, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad.

ELECTION NOTICE

All the members of Sri Venkateshwara Cooperative House Building Society Ltd., Road No. 12, MLA Colony, Banjara Hills, Hyderabad District Regd.No. TAB- 185 are hereby informed that, the State Cooperative Election Authority, Telangana, Hyderabad has resumed/notified Election to the Managing Committee of the said society from Withdrawal of nominations and the detailed election schedule is as shown below:

Sl. No.	Date	Time	Election Programme	Place
1	05-06-2024	11:00AM to 5:00 PM	Withdrawal of Nominations	at Seat of the Society i.e., Sri Venkateshwara Cooperative House Building Society Ltd., (Regd.No. TAB 185, MLA Colony, Banjara Hills, Hyderabad District
2	-do-	5:30 PM	Publication of final list of contesting of candidates and allotment of symbols in case of contest	
3	-do-	5:30 PM Onwards	Declaration of Results in case of unanimous	
4	09-06-2024	8:00 AM to 3:00 PM	Polling of Votes	
5	-do-	From 4:30 PM Onwards	Counting of Votes and Declaration of Results	

Date : 01-06-2024
Place: Hyderabad

Sd/- J.Janani
Deputy Registrar / Election Officer, Cell No.9963011022